ఓటరు నమోదుకు స్పందన కరువు


కర్మన్‌ఘాట్ సరస్వతి ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ వద్ద ప్రజల కోసం ఎదురు చూపులు...


హయత్‌నగర్ మోడల్ పబ్లిక్ పాఠశాల బూత్ వద్ద పరిస్థితి ఇదీ పరిస్థితి

- శిబిరాల ఏర్పాటుపై ప్రచారం చేయకపోవడం
- ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదు చేసుకోవడమే కారణం
- నేడు కూడా కొనసాగనున్న ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలు

ఎల్‌బీనగర్: కొత్త ఓటరు నమోదు, అభ్యంత రాలు, చిరునామా మార్పు కోసం శనివారం ఎల్ బీనగర్ నియోజకవర్గ పరిధిలో ఎన్నిక సంఘం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలకు ప్రజల నుంచి స్పందన కరువైంది.

◆ ఎల్బీనగర్ నియోజకవర్గంలో గతంలో 445 పోలింగ్ బూత్‌లు ఉండగా, తాజాగా మరో 25 ఏర్పాటు చేసిన ఎన్నికల సంఘం అధికారు లు.. మొత్తం బూత్‌ల సంఖ్యను 470కు పెంచారు. ఈ బూత్‌లన్నింటి వద్ద ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి బూత్ స్థాయి అధికారులను నియమించారు.

◆ ఇప్పటికే 18 ఏళ్లు నిండిన వారు లేదా వచ్చే అక్టోబర్ ఒకటో తేదీకి 18 సంవత్సరాలు నిండే వారు ఈ శిబిరాల్లో ఓటు నమోదు చేసుకో వచ్చు. అలాగే ఓటరు కార్డులో చిరునామాతో పాటు ఇతర మార్పులు, చేర్పులు చేసుకోగోరు వారు నేడు (ఆదివారం) కూడా నిర్వహించే ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకో వాలని అధికారులు కోరారు.

ప్రచారం లేకపోవడంతోనే...

పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరానికి స్పందన కరువైంది. కేంద్రాల వద్దకు ప్రజలను రప్పించడంలో అధికారులు విఫలమయ్యారని పలువురు అంటున్నారు. ఎలాంటి ప్రచారం చేయకుండానే శిబిరాలను ఏర్పాటు చేయడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని అభిప్రాయపడు తున్నారు. ముందుగా ప్రజలకు అవగాహన క ల్పించి, తర్వాత శిబిరాలు ఏర్పాటు చేసి ఉం టే బాగుండేదని పలువురు పేర్కొంటున్నారు.

ఇప్పటికే ఆన్‌లైన్‌లో నమోదు...

18 ఏళ్లు నిండిన వారిలో చాలా మంది ఇప్పటికే ఆన్‌లైన్‌లో, మీ సేవ, ఈసేవ కేంద్రాల ద్వారా నూతన ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఇంకా చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఓ టరు నమోదు ప్రత్యేక శిబిరాలకు వచ్చేవారు తగ్గారు. కాగా, ఈ శిబిరాలు ఒకట్రెండ్ రోజు లు కాకుండా కనీసం 10 నుంచి 15 రోజులు నిర్వహిస్తే బాగుంటుందని పలు కాలనీల ప్రజలు కోరుతున్నారు.

నోటీసులిచ్చి తొలగిస్తాం...

చిరునామా మార్పు, మరణించిన వారిని ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు త్వరలో నోటీసులు జారీ చేస్తామని ఎన్నికల అధికా రులు చెప్తున్నారు. ఇప్పటికే ఇంటింటి సర్వే నిర్వహించి వారి వివరాలను సేకరించామని, త్వరలో నోటీసులు జారీ చేస్తామన్నారు. పో లింగ్ కేంద్రాల స్థాయి అధికారులు మరోసారి పరిశీలించి నిర్ధారించుకున్న తర్వాత వారి వివ రాలను ఉన్నత అధికారులకు పంపిస్తారని, ఆ తర్వాత వారు చర్యలు తీసుకుంటారన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు నమోదుపై నిర్లక్ష్యం చేయకుండా ఓటరుగా నమోదు కా వాలని ఎన్నికల అధికారులు కోరుతున్నారు.

క్లుప్తంగా

రైతు బజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాటా 19, వంకాయ 23, బెండ 23, పచ్చిమిర్చి 35, కాకర 28, బీర 23, క్యాబేజీ 15, ఫ్రెంచిబీన్స్ 40, క్యారెట్ 35, దొండ 18–23, చిక్కుడు 23–45, గోకర 18, బీట్‌రూట్ 18, క్యాప్సికం 28, ఆలు 21, దోస 23, సొర 13, పొట్ల 18, ఉల్లిగడ్డ 24, చామగడ్డ 35. ఆదివారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.

సామల రంగారెడ్డికి శుభాకాంక్షలు


సామల రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న రామచందర్‌రావు

దిల్‌సుఖ్‌నగర్: తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ మెంబర్‌గా నియమితులైన సామల రం గారెడ్డి, శోభ దంపతులకు శనివారం ఎస్ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామచందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డిని ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలోని ఆయన ఇంట్లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం: ఆసుపత్రులు, సంస్థలు, ఆయా సంఘాల ఆధ్వర్యంలో కాలనీల్లో ఏర్పాటుచేసే ఉచిత వైద్య శిబిరాలను కాలనీవాసులు సద్విని యోగం చేసుకోవాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. శని వారం డివిజన్ పరిధిలోని శారదానగర్ కాల నీలో సీనియర్ సిటిజెన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజెన్స్ ఫోరం సభ్యులను ఆయన అభినందించారు.

బైక్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని యువకుడి మృతి

నాగోలు: ద్విచక్ర వాహనం అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కర్మన్‌ఘాట్‌కు చెందిన కర్నేకంటి కార్తీక్(33) గోల్డ్ స్మిత్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి కార్తీక్ బైక్‌పై బీఎన్‌రెడ్డి నగర్‌కు వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి కర్మన్‌ఘాట్ వస్తుండగా, హస్తినాపురంలోని టెస్లా డయాగ్నోస్టిక్స్ సెంటర్ వద్ద బైక్ అదుపు తప్పి అక్కడే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని కింద పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో స్థానికులు హస్తినాపురంలోని పయనీర్ హాస్పి టల్‌కు తరలించారు. వైద్యుడు పరీక్షించి అప్ప టికే కార్తీక్ మృతి చెందాడని తెలిపారు. మృ తుడి తమ్ముడి ఫిర్యాదు మేరకు ఎల్‌బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుప త్రికి తరలించారు.

క్యాబ్ డ్రైవర్ అదృశ్యం


మహేష్

నాగోలు: ఇంటి నుంచి బయటకు వెళ్లిన క్యాబ్ డ్రైవర్ కనిపించకుండాపో యిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరి గింది. పోలీసుల కథనం ప్రకారం..హస్తినాపురం సం తోషిమాత ఆలయ సమీపంలో క్యాబ్ డ్రైవర్ ఈతరాజు మహేష్(29),రాణి దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ నెల 25న ఇంటి నుం చి కారు తీసుకొని బయటకు వెళ్లిన మహేష్ తిరిగి రాలేదు. అతడి ఫోన్‌కు కాల్ చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చింది. కుటుంబసభ్యులు స్థానికంగా గాలించడం తో పాటు బంధు,మిత్రులను వాకబు చేసినా మహేష్ ఆచూకీ తెలియరాలేదు. దీంతో భార్య రాణి శుక్రవారం రాత్రి ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

మీర్‌పేట: ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవా ట్ల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసు కోవాలని మీర్‌పేట కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతిచారి సూచిం చారు. కామినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం సిర్లాహిల్స్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబి రాన్ని కార్పొరేటర్ భిక్షపతిచారి ప్రారంభించి మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం కామినేని వారు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి


మాట్లాడుతున్న కర్ణాటక ఎమ్మెల్సీ రవికుమార్

మన్సూరాబాద్: ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ రవికుమార్ అన్నారు. ఎల్‌బీనగర్ అసెంబ్లీ ప్రవాస్ వర్క్‌షాప్‌లో భాగంగా మన్సూరా బాద్‌లో శనివారం డివిజన్ పరిధిలోని శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌లు, భూత్ కమిటీ అధ్యక్షులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్ అధ్య క్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రవికుమా ర్‌తో పాటు బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్య క్షుడు సామ రంగారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లా డుతూ, పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని, ప్రతి కార్యకర్తనూ కంటికి రెప్పలాగా కాపాడుకుంటా మన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు నిర్వర్తించా ల్సిన బాధ్యతలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు కొత్త రవీందర్‌గౌడ్, హరీష్‌రెడ్డి, పాతూరి శ్రీధర్‌గౌడ్, కొండల్‌రెడ్డి, పద్మ, కవితారెడ్డి, చిల్కూరి మాధవి, కర్నాటి మాధవి, కడారి యాదగిరియాదవ్ పాల్గొన్నారు.

'మారుతి మందిర్' మెంబర్‌గా సీతారామరాజు


నియామక పత్రం అందజేస్తున్న సహాయ కమిషనర్ బాలాజీ

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ దిల్‌సుఖ్‌నగర్ మారుతి మందిర్ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్‌గా కనుమూరి సీతారామరాజును నియమిస్తూ తెలం గాణ రాష్ట్ర ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయ ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎండోమెంట్ సహాయ కమిషనర్ ఎ.బాలాజీ ఆయన చేత ప్రమాణస్వీకారం చేయిం చారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ వీఎస్‌వీ సత్యనా రాయణ, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఇందిర, ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ


వృద్ధులకు ఆహార సామగ్రి అందజేస్తున్న చేపూరి శంకరయ్య

వనస్థలిపురం: మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం భారతరత్న మదర్ థెరిస్సా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వనస్థలి పురంలోని రెడీ టు సర్వ్ ఓల్డ్ ఏజ్ హోంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంక రయ్య మాట్లాడుతూ, మదర్ థెరిస్సా వృద్ధులకు, పేదలకు, కుష్టి వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలు ఎనలేని వన్నారు. ఆమె సేవలకు గుర్తింపుగా నోబెల్ బహుమ తి, భారతరత్న ఇచ్చారన్నారు. సొసైటీ సభ్యులు సునీత, మక్బుల్, సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

సైదాబాద్: శంకేశ్వరబజార్ చౌరస్తాలోని పెద్దమ్మ తల్లి ఆలయ 13వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో శనివారం ఉదయం ప్రత్యేక పూజలు, యాగం నిర్వ హించారు. ఆలయానికి పెద్దసంఖ్యలో వచ్చిన భక్తు లకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేసింది. వార్షికోత్సవాల సందర్భం గా మధ్యాహ్నం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిలుకూరు రామిరెడ్డి, కోశాధికారి వేణు, పురోహితుడు రాము పంతులు పాల్గొన్నారు.


యాగంలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ చిలుకూరు రామిరెడ్డి

చేవెళ్లకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన చేవెళ్లలో శనివారం నిర్వహించిన దళిత గిరిజన మహాసభకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్క ర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా దేప భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో దళిత, గిరిజనులు దగా పడ్డారన్నారు. బీఆర్ఎస్ మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహేశ్వరం నుంచి చేవెళ్లకు బయలుదేరి వెళ్తున్న నాయకులు

బాపునగర్‌లో 'గుడ్ మార్నింగ్'

- సమస్యలు తెలుసుకున్న కార్పొరేటర్ శ్రీవాణి
- పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

హుడాకాంప్లెక్స్: గుడ్ మార్నింగ్ సరూర్‌నగర్ కార్యక్రమంలో భాగం గా శనివారం చౌడీ బాపునగర్ కాల నీలోని సభ్యులతో కలిసి కార్పొరే టర్ ఆకుల శ్రీవాణి మార్నింగ్ వాక్ చేశారు. కాలనీలోని సమస్యలను తెలుసుకుని, తక్షణమే వాటిని పరి ష్కరించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలనీలో సమస్య తలెత్తుతోందని, కటింగ్ వ్యర్థాలను వెంటనే ఎత్తివే యాలని సూచించారు. వీధులను శుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి తీసు కొని వస్తే ప్రజలకు అండగా ఉం టానని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


పెరిగిన పింఛన్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. దివ్యాంగులకు అద నంగా పెరిగిన రూ.1000 ఆసరా పింఛన్ పత్రాలను శనివారం తన క్యాంప్ కార్యాలయంలో అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఒక్కటేనని తెలిపారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. అలాగే ప్రతి సంక్షేమ పథకంలో ప్రత్యేక కోటా దివ్యాంగులకు ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకా లను సద్వినియోగించుకోవాలని, అర్హులైన వారంద రికీ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటా నన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మాజీ కార్పొరేటర్ జీవి సాగర్‌రెడ్డి, నాయ కులు చిరంజీవి, జక్కిడి మల్లారెడ్డి, సత్యంచారి, చం ద్రశేఖర్‌రెడ్డి, నర్సింహగుప్తా, నరేష్, అధికారులు విక్రాంత్, బలరాం, అశ్వినీ కుమారి పాల్గొన్నారు.

వంగ ముందస్తు గృహనిర్బంధం


బాధిత మహిళతో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీధర్‌రెడ్డి

చంపాపేట: చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డిని శనివారం పోలీసులు ముంద స్తుగా గృహ నిర్బంధం చేసి ఆయన నివాసం ముం దు భారీ సంఖ్యలో పోలీసులను ఏర్పాటు చేశారు. సంఘటన వివరాల ప్రకారం.. శుక్రవారం కర్మన్ ఘాట్ పాత బస్తీలోని వంగ మధుసూదన్‌రెడ్డి ఇంటి ముట్టడి ఘటనలో బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ మహిళా కార్యకర్తల వాగ్వావాదం, భౌతిక దాడిలో ఇరువ ర్గాలకు చెందిన మహిళలు, పార్టీ కార్యకర్తలు స్వల్పంగా గాయపడ్డారు. శనివారం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత బీజేపీ మహిళా కార్యకర్త లతో శుభోదయ కాలనీ చౌరస్తాలో దీక్ష చేసేందుకు సమాయత్తమయ్యారు. విషయం తెలుసుకున్న అద నపు డీసీపీ కోటేశ్వరరావు, ఏసీపీ శ్రీధర్‌రెడ్డి భారీ పోలీసులతో వంగ నివాసానికి వచ్చి ఆయన్ను ముందస్తుగా గృహ నిర్బంధం చేసి స్థానికంగా ఎటు వంటి శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసు పహారాను ఏర్పాటు చేశారు. అనంతరం ఏసీపీ శ్రీధర్‌రెడ్డి బాధిత మహిళల ఆవేదనను శ్రద్ధగా విని విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఆలయాల వద్ద మెరుగైన సౌకర్యాలు కల్పించాలి


నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి


సైదాబాద్: డివిజన్ పరిధిలోని ఆలయాలలో ఆలయ కమిటీల ప్రతినిధులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి సూచించారు. శనివారం ఆమె డివిజన్ పరిధిలోని వాణీనగర్‌లో నూతనంగా నిర్మించిన నల్లపోచమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పవిత్ర శ్రావణ మాసం నేపథ్యంలో ఈ నెల రోజులూ ఆల యానికి పెద్దసంఖ్యలో మహిళలు వస్తారని, అం దుకు తగ్గట్టు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయాల పరిసరాల్లో పారిశుద్ధ్య మెరుగుకు జీహెచ్ఎంసీ అధి కారులకు అవసరమైన సూచనలు చేస్తానని కార్పొరే టర్ తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్‌కు శాలువా కప్పి సత్కరించారు. బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.


హరితహారంలో అందరూ భాగస్వాములు కావాలి

నాగోలు: హరితహారం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కొత్తపేట డివిజన్ కార్పొ రేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. శని వారం కొత్తపేట డివిజన్ న్యూ మారుతి నగర్ కాల నీలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో హరితహారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి చెట్లు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృ ష్ణమూర్తి, లయన్ బి.విజయరంగా, నిరంకి రవి, వరుణ్, కొత్త తిరుమల, గట్టు మహేష్, సురేష్, అగ్రికల్చర్ అధికారులు వెంకటేష్, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి

మలక్‌పేట: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్–వసుధ వందనం కార్యక్రమంలో భాగంగా శనివారం తుల సినగర్‌లో మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిష్యత్ తరాల మేలు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. బీజేపీ నాయకులు కొప్పుల దినేష్, సదా నంద్, గణేష్, చందు, శ్రీకాంత్, సంతోష్, పరశు రామ్ తదితరులు పాల్గొన్నారు.


మొక్క నాటి నీరు పోస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి


మొక్కను నాటుతున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

నిరుపేద రజకులకు అండగా ఉంటా


మనోహర్‌రెడ్డిని కలిసిన రజక సంఘం నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: రజకుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని మహే శ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు కొత్త మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం తెలం గాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపూర బ్రహ్మయ్య రజకులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్య లపై ఆయనను కలిసి వివరించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, నిరుపేద రజకులకు అండగా ఉంటానని, రజకుల సమస్యల పరిష్కారం లో తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్ర మంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్నాల మడేల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పున్నం రాములు, ఉప్పునూతల సుగుణ, ముసలిగారి పద్మ ,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయండి


శివగంగా కాలనీలో విద్యుత్ సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ పవన్ కుమార్

నాగోలు: కొత్తపేట డివిజన్ పరిధిలోని శివగంగ కాలనీ, శివమ్మనగర్, భరత్‌నగర్ కాలనీలో పాత విద్యుత్ స్తంభాలు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచిం చారు. శనివారం కొత్తపేట డివిజన్ పరిధిలోని శివ గంగ కాలనీ, భరత్‌నగర్, శివమ్మనగర్‌లో ఆయన పర్యటించారు. శివగంగ కాలనీలో ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు పాతబడి ప్రమాదకరంగా వంగిపోయాయి. వాటిని చూసిన పవన్ కుమార్ వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను పిలిపించి వారికి వాటిని చూపిం చారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలల్లో పాత విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వాటిలో కొన్ని ఇనుప స్తంభాలు కావడంతో వర్షాకాలంలో షాక్ కొడుతున్నాయన్నారు. ఎటువంటి ప్రమాదాలు జర గకముందే ఇనుప స్తంభాలతో పాటు ప్రమాదకరం గా వంగి ఉన్న స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచిం చారు. అనంతరం రోడ్ల సమస్యలను పరిశీలించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వెం టనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు అంబాల మల్లేష్, కొర్లపల్లి స్వామి, సుబ్బారావు, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, భిక్షపతి, వృషభనాథ్, తదితరులు పాల్గొన్నారు.